TELANGANA CAPITAL

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

www.telanganacapitalnews.com

హైదరాబాద్ | సంపుటి : 1 సంచిక: 116 | గురువారం, ఆగస్టు 29, 2024 | కంప్లిమెంటరీ కాపీ | పేజీలు : 4

## బిజెపికి 8 సీట్లు...

### కవితకు బెయిల్: రేవంత్ రెడ్డి



హైదరాబాద్: కవితకు ఐదు నెలల్లోనే బెయిల్ రావడంతో చర్చ జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కవితకు బెయిల్ ఇవ్వడాన్ని తప్పుపట్టడంలేదని, ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాకు బెయిల్ రావడానికి 15 నెలలు పట్టిందని, ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు ఇప్పటికీ బెయిల్ రాలేదని, కవితకు ఎలా వచ్చిదని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి కోసం బిఆర్ఎస్ పని చేసిందని, ఎనిమిది లోక్‌సభ స్థానాల్లో బిజెపి గెలిచేందుకు బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్ రావు పని చేశారని ధ్వజమెత్తారు. ఎన్నికలకు, కవిత బెయిల్‌కు సంబంధం ఉందని చర్చ జరుగుతోందని రేవంత్ రెడ్డి ఆరోపణలు చేశారు.

## సందీప్ ఘోష్...

# సభ్యత్వం సస్పెండ్



న్యూఢిల్లీ: వైద్యురాలిపై అత్యాచారం చేసి హత్య చేసిన కోల్‌కతాలోని ఆర్‌జి కర్ ఆసుపత్రి మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సందీప్ ఘోష్ సభ్యత్వాన్ని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సస్పెండ్ చేసింది. డాక్టర్ ఘోష్ – సోమవారం లై–డిటెక్టర్ పరీక్ష నిర్వహించబడింది – మహిళ మృతదేహం కనుగొనబడినప్పుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంలో విఫలమవడంతోపాటు, ఈ విషయంలో నిర్లక్ష్యంగా ఆరోపణలు వచ్చాయి. అతను డాక్టర్ హత్యకు సంబంధించి ఆరోపణలు ఎదుర్కోలేదు కానీ, నాన్ బెయిలబుల్ అవినీతి ఆరోపణలను ఎదుర్కొంటున్నాడు. అయినప్పటికీ, RG కర్ హాస్పిటల్‌లో అవినీతికి సంబంధించిన వాదనలు ఉన్నాయి – ఒక మాజీ ఉద్యోగి డాక్టర్ ఘోష్ మృతదేహాలు మరియు బయోమెడికల్ వ్యర్థాలను అక్రమంగా రవాణా చేశారని ఆరోపించారు – హత్యతో ముడిపడి ఉంది. CBI – అతని కోల్‌కతా ఇంటిలో 11 గంటల సమగ్ర సోదాలు నిర్వహించి, "సాక్ష్యాధారాల సంపద" స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొంది – డాక్టర్ ఘోష్‌ను ఇప్పటివరకు దాదాపు 90 గంటల పాటు ప్రశ్నించింది. IMA ఒక సంక్షిప్త ప్రకటనలో "(డాక్టర్ యొక్క తల్లిదండ్రులు) ... పరిస్థితిని ఎదుర్కోవడంలో మీపై వారి మనోవేదనలను అలాగే సమస్యను నిర్వహించడంలో సానుభూతి మరియు సున్నితత్వం లేకపోవడం..." అని కూడా IMA పేర్కొంది. బెంగాల్‌లోని వైద్యులు – డాక్టర్ ఘోష్ తన చర్యల ద్వారా వృత్తికి చెడ్డపేరు తెచ్చారని – మరియు క్రమశిక్షణా కమిటీ అతనిని సస్పెండ్ చేయాలని నిర్ణయించిందని చెప్పారు. డాక్టర్ మృతదేహం కనుగొనబడినప్పటి నుండి డాక్టర్ ఘోష్ తుఫాను మధ్యలో ఉన్నారు. అతను నైతిక బాధ్యత వహిస్తూ రోజుల తర్వాత రాజీనామా చేశాడు, అయితే కొన్ని గంటల్లోనే, బెంగాల్ ప్రభుత్వం అతన్ని కలకత్తా నేషనల్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌కు నాయకత్వం వహించడానికి నియమించింది. ఈ చర్య CNMC సిబ్బందితో పాటు డాక్టర్ హత్యను నిరసించే వారి నుండి తీవ్ర నిరసనలకు దారితీసింది మరియు అతను "దీర్ఘకాల సెలవు"పై వెళ్లాలని డిమాండ్ చేస్తూ కలకత్తా హైకోర్టు జోక్యం చేసుకోవలసి వచ్చింది.

## బెంగాల్ బిజెపి బంద్‌లో....

# కాల్పులు



కోల్‌కతా : పశ్చిమ బెంగాల్‌లో బుధవారం బిజెపి ఆధ్వర్యంలో 12 గంటల బంద్‌లో చెదురుమదురుగా దౌర్జన్య సంఘటనలు చోటు చేసుకున్నాయి. బంద్‌కు పాక్షిక స్పందన లభించింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పోలీసులు, అధికార తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) బంద్ మద్దతుదారుల మధ్య సంఘర్షణ జరిగింది. ఆ ఘర్షణల్లో అత్యంత ప్రధానమైనది ఉత్తర 24 పరగణాల జిల్లాలోని భట్పారాలో జరిగింది. తమ స్థానిక నాయకుడు ప్రియంగు పాండే కారుపై టిఎంసి గూండాలు అనేక రౌండ్ల కాల్పులు జరిపారని బిజెపి ఆరోపించి, ఆ ఘటనకు సంబంధించినదిగా భావిస్తున్న ఒక వీడియోను సామాజిక మాధ్యమ వేదికల్లో పంచుకున్నది, పాండే గాయపడకుండా తప్పించుకున్నప్పటికీ వాహనం డ్రైవర్‌కు, ఒక పార్టీ కార్యకర్తకు తలపై తూటా గాయాలు తగిలినట్లు, వారిని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించినట్లు బిజెపి నాయకులు తెలియజేశారు. అయితే, ఆంగ్లో ఇం డియా జ్యూట్ మిల్లు వెలుపల కొందరు వ్యక్తులు ఆ ఇద్దరిని కొట్టారని పోలీసులు చెప్పారు. స్థానిక బిజెపి నాయకుడు అర్జున్ సింగ్, టిఎంసి నాయకుడు సోమ్‌నాథ్ శ్యామ్ మధ్య వాగ్వాదం అనంతరం దౌర్జన్య సంఘటనలు చోటు చేసుకున్నాయి. వారిద్దరు, వారి మద్దతుదారులు ఎదురెదురుగా నిల్చునని వాదనకు దిగడంతో ఉద్రిక్తలు పెరిగాయి.

## ఆక్రమణలైతే విద్యాసంస్థలైనా కూల్చివేస్తాం...

# రేవంత్ స్పష్టం...

హైదరాబాద్ : విద్యాసంస్థల ముసుగులో కబ్జా చేస్తే ఊరుకోబోమని, ఎఫ్ఎఎల్, బఫర్ జోన్లో ఎవరు నిర్మాణాలు చేసినా కూల్చివేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. సచివాలయంలో ఆయన మీడియాతో చిట్ చాట్ గా మాట్లాడుతూ, 'హైడ్రా' హైదరాబాద్ వరకే పరిమితమని న్నారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్, పార్కులు, నాలల కబ్జాలే మా మొదటి ప్రాధాన్యం అన్నారు. ప్రజా ప్రయోజనాలు మాకు ముఖ్యమని తెలిపారు. చెరువులు కబ్జా చేసిన ఎవర్ని వదిలి పెట్టమన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు బయట ఉన్న గ్రామ పంచాయతీ లు కూడా హైడ్రా పరిధిలోనే ఉ న్నాయన్నారు. జంట జలాశయాలను పరిరక్షించడమే మా భాద్యత అన్నారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్ లో నా కుటుంబ సభ్యులు, బంధువు లు ఉంటే వివరాలు ఇవ్వండి నేనే వచ్చి దగ్గర ఉండి కూల్చివేస్తా అన్నారు.

కేటీఆర్ ఫామ్ హౌజ్ లీజ్ తీసుకున్న విషయం ఎన్నికల అఫిడవిట్ లో చూపించారా? అని ప్రశ్నించారు. చూపించకుంటే న్యాయ విచారణ ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. కేటీఆర్ స్నేహితుడు ఎఫ్టీఎల్, బఫర్ జోన్ లో ఫామ్ హౌజ్ కడితే నిబంధనలు ఉల్లంఘించిన ప్రాపర్టీస్ కేటీఆర్ ఎలా తీసుకుంటాడన్నారు. ప్రజాప్రతినిధులు ప్రజలకు ఆదర్శంగా ఉండాలన్నారు. మొదటగా మా పార్టీకి చెందిన పళ్ళం రాజు ఫామ్ హౌజ్ కూల్చిందన్నారు. చెరువు శిఖం భూముల్లో నిర్మాణాలు చేపట్టవద్దు. వ్యవసాయం చేసుకుంటే ఇబ్బంది లేదని తెలిపారు.

**హరీశ్, రేవంత్‌లు ఇంటింటికి వెళ్లండి..**

రైతు రుణమాఫీ 2 లక్షల పైన రుణం తీసుకున్న వారు పై మొత్తానికి కడితే రుణమాఫీ అయిపోతుందన్నారు. వాటికి నిధులు కూడా విడుదల చేశామన్నారు. బీఆర్ఎస్ నేతలు ప్రతి ఇంటికి వెళ్లి రుణమాఫీ కానీ వారి లెక్కలు సేకరించి కలెక్టర్ ఇవ్వండని తెలిపారు. హరీష్ రావు, కేటీఆర్ ప్రతి రైతు వద్దకి వెళ్ళండి అన్నారు. రుణమాఫీ అవ్వని లెక్కలు సేకరించి కలెక్టర్ కు ఇవ్వండి తెలిపారు. నాకు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. రుణమాఫీ విషయంలో సవాల్ చేసిన



హరీష్ రావు రాజీనామా చేయకుండా ఉన్నాడు.. హరీష్ రావు దొంగ అని ముందే తెలుసన్నారు. ఆగస్టు 15న రుణమాఫీ చేయాలని విదేశీ పర్యటనలో ఉన్నా మధ్యంతరంగా వచ్చి ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేసా అన్నారు రేవంత్ రెడ్డి.

## మిలియన్ మార్చ్ తరహాలో...

# తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ మహోత్సవం

హైదరాబాద్ : తెలంగాణ దర్పం, పోరాట స్ఫూర్తి ఉట్టిపడేలా, ఆత్మవిశ్వాసం తొణికిసలాడే విధంగా తెలంగాణ తల్లి విగ్రహం ఉంటుందని సిఎం రేవంత్ తెలిపారు. దొరతనాని కి ప్రతీకగా కాకుండా ప్రజలు తమ కన్నతల్లిని చూసుకున్నంత సంతోషకరంగా తెలంగాణ తల్లి రూపం ఉంటుందని స్పష్టం చేశారు. విగ్రహ నమూనా రూపొందించే బాధ్యతను జేఎన్టీయూ ఫైన్ ఆర్ట్ విభాగానికి అప్పగించామన్నారు. హైదరాబాదులో ని రాష్ట్ర సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు సిఎం బుధవారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పార్టీ నేత కె.కేశవరావు తదితరులు హా జరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ భూమి పూజ కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించాలని భావించామ ని, కానీ సమయం లేదని తెలిపారు. కొన్ని రోజుల వరకు మంచి ముహుర్తాలు లేకపోవడంతో, ము హుర్తానికి భూమి పూజ చేశామని వెల్లడించారు. సోనియా గాంధీ వల్లే తెలంగాణ స్వప్నం సాకారమైందని రేవంత్ స్పష్టం చేశారు. గత సర్కారు ప దేళ్ల పాటు తెలంగాణ తల్లిని మరుగునపడేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పాటు ప్రక్రి య ప్రారంభమైన డిసెంబరు 9వ తేదీ అంటే



తెలంగాణ ప్రజలకు పండుగ రోజు అని, ఆ రోజునే తె లంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరిస్తామని రేవంత్ రె డ్డి ప్రకటించారు. మిలియన్ మార్చ్ తరహాలో భారీ కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. డాక్టర్ బీఆ ర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం ప్రధాన ద్వారం ముందు తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్టాపనకు సిఎం భూమిపూజ చేశారు. మిలియన్ మార్చ్ తరహాలో లక్షలాది మంది సమక్షంలో డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ వైభవోపేతంగా జరుపుతామని ప్రకటించారు. సంకల్పం, పట్టుదల ఉంటే సాధ్యం కానిది ఏదీ ఉండదని తెలంగాణ ఉద్యమం నిరూపించిందని, ఇచ్చిన మాటకు కట్టుబడి సోనియా గాంధీ గారు రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని ముఖ్యమంత్రి అన్నారు.

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయ ఆవరణలోనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టిస్తామని దశాబ్ది వేడుకల సందర్భంలోనే తాను ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. సచివాలయం లోపల తెలంగాణ తల్లి, మరోవైపు బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం, దానికి ఎదురుగా పీవీ నర్సింహారావు, అంజయ్య, విగ్రహాలు, జైపాల్ రెడ్డి స్మారకం, ఇటువైపు కాకా వెంకటస్వామి తదితర మహానుభావుల విగ్రహాలు, అమరవీరుల స్మారకచిహ్నాం సచివాలయానికి మధ్య దేశం కోసం ప్రాణత్యాగం చేసిన రాజీవ్ గాంధీ విగ్రహం శోభాయమానంగా ఉంటుందని, మేధావుల సూచనల మేరకే ముందుకు వెళుతున్నామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. గడచిన పదేండ్లలో తెలంగాణ తల్లిని తెరమరుగు చేసిన గత పాలకులు సచివాలయం ఎదురుగా ఉన్న ప్రాంతంలో తమ విగ్రహం పెట్టుకోవడానికి ప్రయత్నించారని, అయితే ప్రజల ఆశీర్వాదంతో అధికారంలో వచ్చిన ప్రజా ప్రభుత్వం ఆ ప్రయత్నాలను అడ్డుకుని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ తల్లిని సచివాలయంలో ప్రతిష్టిస్తోందని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ అవకాశం దక్కడం తన అదృష్టమన్నారు.



# మలయాళ నటుడు సిద్ధిఖ్‌పై రేప్ కేసు... నటి ఫిర్యాదుతో నమోదు

తిరువనంతపురం: తనపై 2016లో లైంగిక దాడికి పాల్పడినట్లు ఒక నటి ఇచ్చిన ఫిర్యాదును పురస్కరించుకుని మలయాళ నటుడు సిద్ధిఖ్‌పై పోలీసులు అత్యాచార కేసు నమోదు చేశారు. మ్యూజియం పోలీసు స్టేషన్‌లో నటుడు సిద్ధిఖ్‌పై ఐపిసిలోని సెక్షన్ 376, 506 కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు ఒక సీనియర్ పోలీసు అధికారి బుధవారం తెలిపారు. ఈ ఘటన 2016లో జరిగినట్లు ఆరోపణలు రావడంతో ఐపిసి కింద కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. జస్టిస్ హేమ కమిటీ నివేదికలో సంచలన విషయాలు బయటపడిన దరిమిలా వివిధ దర్శకులు, నటులపై లైంగిక వేధింపుల ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఒక మలయాళ సినీ ప్రముఖుడిపై ఎఫ్ఐఆర్ నమోదుకావడం ఇది రెండవసారి. కాగా..2009లో జరిగిన ఘటనపై ఒక బెంగాలీ నటి చేసిన ఫిర్యాదును పురస్కరించుకుని దర్శకుడు రంజిత్‌పై పోలీసులు ఐపిసిలోని సెక్షన్ 354 కింద కేసు నమోదు చేశారు. పాలేరి మాణిక్యం అనే చిత్రంలో నటించేందుకు తనను ఆహ్వానించి లైంగిక వాంఛతో తనను అసభ్యకరంగా తాకాడని దర్శకుడు రంజిత్‌పై ఆ బెంగాలీ నటి ఇటీవల ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణల దరిమిలా కేరళ బాలచిత్ర అకాడమీ చైర్మన్ పదవికి రంజిత్ రాజీనామా చేశారు. సిద్ధిఖ్ కూడా తనపై వచ్చిన ఆరోపణలను పురస్కరించుకుని అసోసియేషన్ ఆఫ్ మలయాళం మూవీ ఆర్టిస్ట్(అమ్మ)ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా చేశారు. 2017లో మలయాళ నటిపై దాడి జరిగిన తర్వాత కేరళ ప్రభుత్వం జస్టిస్ హేమ కమిటీని నియమించింది. జస్టిస్ హేమ కమిటీ ఇటీవల ప్రభుత్వానికి సమర్పించిన తన నివేదికతో మలయాళ చిత్ర సీమలో మహిళా నటులపై జరుగుతున్న లైంగిక దాడులు, వేధింపులను వెలుగులోకి రావడం సంచలనం సృష్టించింది. పలువురు దర్శకులు, నటులపై లైంగిక దాడి, దోపిడీ, వేధింపులకు సంబంధించిన ఆరోపణలు రావడంతో వీటిని దర్యాప్తు చేసేందుకు కేరళ ప్రభుత్వం ఆగస్టు 25న ఏడుగురు సభ్యులతో ఒక ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలో మహిళా నటుల నుంచి ఫిర్యాదులు వచ్చాయి.

# ఉత్పత్తి పెంపునకు 12 పారిశ్రామిక నగరాల ఏర్పాటు



న్యూఢిల్లీ : రూ. 28602 కోట్ల అంచనా పెట్టుబడితో దేశీయంగా ఉత్పత్తి హెచ్చింపునకు పది రాష్ట్రాల్లో 12 పారిశ్రామిక నగరాల ఏర్పాటుకు కేంద్ర మంత్రివర్గం బుధవారం ఆమోదం తెలిపింది. పది రాష్ట్రాల వ్యాప్తంగా, వ్యూహాత్మకంగా ప్రణాళిక వేసిన ఆరు ప్రధాన కారిడార్లలో ఆ ప్రాజెక్టులు భారత ఉత్పత్తి సామర్థ్యాల పెంపు, ఆర్థిక వృద్ధి కోసం చేస్తున్న కృషికి ఇతోధికంగా తోడ్పడతాయి. ఆ పారిశ్రామిక నగరాలను తెలంగాణలోని జహీరాబాద్, ఆంధ్ర ప్రదేశ్‌లోని ఓర్వకల్లు, కొప్పర్తి, ఉత్తరాఖండ్‌లో ఖుర్పియా, పంజాబ్‌లో రాజ్‌పురా పాటియాలా, మహారాష్ట్రలో దిఘి, కేరళలో పాలక్కాడ్, యుపిలో ఆగ్రా, ప్రయాగ్‌రాజ్, బీహార్‌లో గయ, రాజస్థాన్‌లో జోధ్‌పూర్ పాలిలలో ఏర్పాటు చేస్తారు. రూ. 28602 కోట్ల అంచనా పెట్టుబడితో జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి కార్యక్రమం (ఎన్ఐసిడిపి) కింద 12 కొత్త ప్రాజెక్టు ప్రతిపాదనలను కేంద్ర మంత్రివర్గం ఆమోదించిందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ మంత్రివర్గ సమావేశం అనంతరం తెలియజేశారు. వాటిని ప్రపంచ ప్రమాణాల ప్రకారం పర్యావరణ హిత పారిశ్రామిక నగరాలుగా అభివృద్ధి చేస్తారు. ఎన్ఐసిడిపి పుష్కలంగా ఉపాధి అవకాశాలను సృష్టిస్తుందని ఆశిస్తున్నారు. వ్యూహాత్మక పారిశ్రామికీకరణ ద్వారా ప్రత్యక్షంగా పది లక్షల ఉద్యోగాలు, పరోక్షంగా 30 లక్షల వరకు ఉద్యోగాల కల్పించగలదని అంచనా. ఆ ప్రాజెక్టులు దాదాపు రూ. 1.52 లక్షల కోట్ల మేరకు పెట్టుబడి అవకాశాలను సృష్టిస్తుంది.

# “కలెక్టివ్ మతిమరుపు”

## నిర్భయ నుండి అనేక అత్యాచారాలు మర్చిపోయారు: రాష్ట్రపతి

న్యూఢిల్లీ: దాదాపు 20 రోజుల క్రితం కోల్‌కతాలోని ఆర్‌జి కర్ ఆసుపత్రిలో డాక్టర్‌పై జరిగిన అత్యాచారం మరియు హత్యపై అధ్యక్షురాలు ద్రౌపది ముర్ము తన మొదటి బహిరంగ ప్రకటనలో – తాను “నిరాశకు గురైనట్లు మరియు భయాందోళనకు గురైనట్లు” ప్రకటించింది. ఆమె “కొంతమంది స్త్రీలను ఆబ్జెక్టిఫికేషన్ చేయడం.. (ఈ ప్రవర్తన) అటువంటి వ్యక్తులలో లోతుగా పాతుకుపోయిందని” ఎర్ర జెండాను ఎగురవేసి, “నీచమైన మనస్తత్వం.. స్త్రీని ‘తక్కువ మనిషి’గా చూసే... ‘తక్కువ శక్తి’ ... మరియు ‘తక్కువ తెలివి’... మరియు ‘వస్తువు’గా”. “మరింత నిరుత్సాహకరమైన విషయం ఏమిటంటే, ఇది (కోల్‌కతా హత్య) ఈ రకమైన సంఘటన మాత్రమే కాదు.. మహిళలపై నేరాల పరంపరలో భాగం,” అని ఆమె వార్తా సంస్థతో పంచుకున్న సంతకం చేసిన ప్రకటనలో పేర్కొంది. “అసహ్యకరమైన సామూహిక స్మృతి” ఈ దేశంలో చాలా వరకు అభివృద్ధి చెందుతుంది మరియు ఇది మహిళలను రోజువారీ వేధింపులకు, దాడికి మరియు క్రూరంగా మార్చడానికి అనుమతిస్తుంది. “చాలు చాలు. కూతుళ్లు, అక్కాచెల్లెళ్ల ఇలాంటి అఘాయిత్యాలకు గురికావడాన్ని ఏ నాగరిక సమాజం అనుమతించదు” అని ఆమె అన్నారు, “నిర్భయ (2012లో ఢిల్లీ మహిళపై సామూహిక అత్యాచారం మరియు హత్య) నుండి 12 సంవత్సరాలలో లెక్కలేనన్ని అత్యాచారాలు మరచిపోయాయి. ఈ ‘సామూహిక స్మృతి’ అసహ్యకరమైనది.” “డిసెంబర్ 2012లో... దిగ్భ్రాంతి మరియు ఆవేశం వచ్చింది. మరో నిర్భయకు అదే గతి పట్టకూడదని మేము నిశ్చయించుకున్నాము. మేము ప్రణాళికలు సిద్ధం చేసాము. ఈ కార్యక్రమాలు కొంతవరకు మార్పు తెచ్చాయి. కానీ మా పని ఉన్నంత కాలం అసంపూర్తిగా ఉంది. ఏ స్త్రీ అయినా అసురక్షితంగా భావిస్తుంది...” ఆమె చెప్పింది. “12 ఏళ్ల తర్వాత... లెక్కలేనన్ని విషాదాలు జరిగాయి, అయితే కొన్ని మాత్రమే దేశవ్యాప్తంగా దృష్టిని ఆకర్షించాయి. ఇవి కూడా త్వరలోనే మరిచిపోయాయి. మనం గుణపాఠం నేర్చుకున్నామా?” అని అడిగాడు రాష్ట్రపతి. కొన్ని వారాల నిరసనల తర్వాత ప్రతి ఒక్కటి ఖననం చేయబడి, మరచిపోయిన వాస్తవాన్ని విచారిస్తూ “ఈ సామూహిక విస్మృతి నేను మాట్లాడిన మనస్తత్వం వలె అసహ్యకరమైనది...”

“చరిత్రను ఎదుర్కోవడానికి భయపడే సమాజాలు మాత్రమే సామూహిక విస్మృతిని ఆశ్రయిస్తాయి... భారతదేశం చరిత్రను చతురతగా ఎదుర్కోవాలి. ఈ వక్రబుద్ధిని సమగ్రంగా ఎదుర్కొందాం.. దీన్ని ప్రారంభంలోనే అరికట్టేందుకు.” ఉత్తరాఖండ్ మరియు మహారాష్ట్రలో నర్సులపై అత్యాచారం మరియు మలయాళ చిత్ర పరిశ్రమలోని నటులు మరియు దర్శకులపై లైంగిక వేధింపుల ఆరోపణలతో సహా మహిళలపై హింసాత్మక నేరాలకు సంబంధించిన ఇతర ఇటీవలి భయంకరమైన సంఘటనలను కూడా Ms ముర్ము రెడ్ ఫ్లాగ్ చేశారు (పరోక్షంగా). “... విద్యార్థులు, వైద్యులు మరియు పౌరులు కోల్‌కతాలో నిరసనలు చేస్తున్నప్పటికీ, నేరస్థులు మరెక్కడా సంచరిస్తూనే ఉన్నారు.. ఇటీవలి నేరాల పరంపర నిజాయితీగా ఆత్మపరిశీలన చేసుకోవాలి...” కోల్‌కతా ఆసుపత్రిలో యువ వైద్యుడి హత్య – ఆమె మృతదేహం ఆగస్ట్ 9 ప్రారంభంలో కనుగొనబడింది మరియు పోస్ట్‌మార్టం నివేదికలు ఆమె కాళ్లు, చేతులు మరియు జననాంగాలకు అనాగరికమైన గాయాలను నిర్ధారించాయి – దేశవ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణ కార్మికులు మరియు పౌర సమాజ కార్యకర్తల నుండి తీవ్ర నిరసనలను ప్రేరేపించాయి. ఇది బెంగాల్‌లోని అధికార తృణమూల్ మరియు ప్రతిపక్ష బిజెపి మధ్య రాజకీయ వైరుధ్యాన్ని కూడా



ప్రేరేపించింది, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ యొక్క ‘ఆన్–పేపర్’ మిత్రపక్షం కాంగ్రెస్ కూడా దాడులను ప్రారంభించింది. తృణమూల్ మరియు బిజెపి లేఖలు మార్చుకున్నాయిబీ శ్రీమతి బెనర్జీ మహిళల భద్రత కోసం కఠినమైన చట్టాలను డిమాండ్ చేశారు. అయితే అటువంటి నేరాలను ఎదుర్కోవటానికి ఆమె పథకాలను అమలు చేయలేదని కేంద్రం ఎత్తి చూపింది. RG కర్ ఆసుపత్రి హత్యపై రాజకీయ పార్టీలు మరియు ప్రభుత్వాల మధ్య ముందూ వెనుకా, అనేక ఇతర వేధింపులు మరియు అత్యాచార సంఘటనలు ముఖ్యాంశాలుగా మారాయి మరియు రాష్ట్రపతి విలపించినట్లుగా, రాజస్థాన్‌లో జరిగిన ఒక భయంకరమైన సంఘటనతో సహా ఆ “సామూహిక స్మృతి”కి దూరమయ్యారు.

# నాపై వేటు వేసే అధికారం యుపిఎస్‌సికి లేదు

న్యూఢిల్లీ: తన సివిల్ సర్వీసెస్ అభ్యర్థిత్వంపై అనర్హత వేటు వేసే అధికారం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యుపిఎస్‌సి)కు లేదని మాజీ ఐఎఎస్ ట్రెయినీ అధికారి పూజా ఖేడ్కర్ స్పష్టం చేశారు. అధికారాన్ని దుర్వినియోగం చేశారన్న ఆరోపణపై ఉద్యోగాన్ని కోల్పోయిన పూజా ఖేడ్కర్ యుపిఎస్‌సి తనపై వేటు వేయడాన్ని సవాలు చేశారు. తనపై యుపిఎస్‌సి చేసిన ఆరోపణలను సమాధానంగా ఢిల్లీ హైకోర్టులో కౌంటర్ అఫిడవిట్‌ను ఆమె దాఖలు చేశారు. ఒకసారి సివిల్ సర్వీసెస్‌కు ఎంపికై ప్రొబేషనర్‌గా నియమితులైన తర్వాత తన అభ్యర్థిత్వాన్ని రద్దు చేసే అధికారం యుపిఎస్‌సికి ఉండదని పూజా ఖేడ్కర్ వాదించారు. ఆల్ ఇండియా సర్వీసెస్ యాక్ట్, 1954, ప్రొబేషనర్ రూల్స్ కింద కేంద్ర సిబ్బంది, శిక్షణ మంత్రిత్వశాఖ(డిఓపిటి) మాత్రమే చర్యలు తీసుకునే అధికారం ఉంటుందని ఆమె తెలిపారు. ఈ ఏడాది జులై 31న ఖేడ్కర్ ప్రొవిజనల్ అభ్యర్థిత్వాన్ని రద్దు చేసిన యుపిఎస్‌సి భవిష్యత్తులో జరిగే పరీక్షలు లేదా ఎంపికలలో ఆమె పాల్గొనకుండా ఆమెపై నిషేధం విధించింది. తన గుర్తింపు విషయంలో మోసానికి పాల్పడడంతోపాటు సివిల్ సర్వీసెస్ ఎగ్జామ్, 2022 నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం, అధికార దుర్వినియోగానికి పాల్పడడం వంటి చర్యల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు యుపిఎస్‌సి తెలిపింది. ఖేడ్కర్‌పై చీటింగ్, ఫోర్జరీ ఆరోపణలతో క్రిమినల్ కేసును కూడా యుపిఎస్‌సి నమోదు చేసింది. దీంతో..యుపిఎస్‌సి నిర్ణయాన్ని సవాలు చేస్తూ పూజా ఖేడ్కర్ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కోర్టుకు సమర్పించిన తన సమాధానంలో ఆమె యుపిఎస్‌సికి తాను తన పేరు విషయంలో ఎటువంటి మోసానికి పాల్పడలేదని వివరించారు. దరఖాస్తుదారుని మొదటి పేరు, ఇంటిపేరులో 2012



నుంచి 2022 వరకు ఎటువంటి మార్పులు లేవని ఆమె తెలిపారు. 2019, 2021, 2022 పర్సనాలిటీ టెస్టులలో సేకరించిన బయోమెట్రిక్ డాటా ద్వారా తన గుర్తింపును యుపిఎస్‌సి ధ్రువీకరించుకున్నట్లు ఆమె తెలిపారు. 2022 మే 26న జరిగిన పర్సనాలిటీ టెస్టు సందర్భంగా తన దస్త్రాలన్నిటినీ కమిషన్ పరిశీలించిందని ఆమె వివరించారు. 2020–21 వరకు పూజా దిలీప్‌రావు ఖేడ్కర్ పేరుతో ఓబిసి కోటాను ఉపయోగించుకుని యుపిఎస్‌సి పరీక్ష రాసిన పూజా ఖేడ్కర్ అన్ని ప్రయత్నాలు విఫలం కావడంతో పూజా మనోరమ దిలీప్ ఖేడ్కర్ పేరుతో ఓబిసితోపాటు పిడబ్లుబిడి(పర్సన్స్ విత్ బెంచ్‌మార్క్ డిజేబిలిటీస్) కోటాల కింద పరీక్షకు హాజరై 821 ర్యాంకుతో పరీక్షలో విజయం సాధించారు.

# జెఎంఎం, కాంగ్రెస్ ప్రభుత్వం ‘గూఢచర్యం చేస్తోంది’

న్యూఢిల్లీ : జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు చోటు చేసుకున్న నాటకీయ పరిణామాల్లో మాజీ ముఖ్యమంత్రి, ఆదివాసీ ప్రముఖుడు చంపై సోరెన్ రాష్ట్రంలో జెఎంఎం, కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్న ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌పై ‘గూఢచర్యం ఆరోపణలు’ చేశారు. ఢిల్లీ చాణక్యపురి పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ దాఖలు చేశారు. గడచిన ఐదు మాసాలుగా చంపై సోరెన్‌ను అనుసరిస్తున్నట్లుగా ఆరోపణలు వచ్చిన జార్ఖండ్ ప్రత్యేక బ్రాంచ్ (జెఎస్‌బి) పోలీసులు ఇద్దరిని ప్రశ్నించే నిమిత్తం ఢిల్లీ పోలీసులకు అప్పగించారు. బిజెపి నేత, అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ ‘స్వతంత్ర భారతంలో అతిపెద్ద రాజకీయ నిఘా’ వివరాలను బుధవారం ఢిల్లీలో వెల్లడిస్తూ, ‘స్వతంత్ర భారత చరిత్రలో ఒక సిట్టింగ్ ముఖ్యమంత్రి (హేమంత్ సోరెన్) సొంత మంత్రివర్గ సహచరునిపైనే నిఘాకు ఎన్నడూ ఆదేశించలేదు. దివంగత అస్సాం సిఎం నాపై నిఘాకు ఆదేశించిన కథనాలు మీరు విన్నారు. అయితే, ఆ సమయంలో సాక్షాధారాలు ఏవీ లేవు’ అని చెప్పారు. ‘చంపై సోరెన్ కేసులో మాజీ సిఎం ఢిల్లీకి ఎప్పుడు వచ్చినా ఆయనను అనుసరిస్తున్న జార్ఖండ్ ప్రత్యేక బ్రాంచ్ పోలీసులు ఇద్దరు పట్టుబడ్డారు. ఆ ఇద్దరిని మంగళవారం ఢిల్లీ పోలీసులకు అప్పగించారు. వారు సోమవారం (26) నుంచి దేశ రాజధానిలో తాజ్ హోటల్‌లో చంపై సోరెన్ బస చేసిన అంతస్తులోనే ఒక గది బుక్ చేసుకున్నారు’ అని శర్మ తెలియజేశారు. బిజెపిలోకి చంపై సోరెన్ ప్రవేశానికి మార్గాన్ని శర్మే సుగమం చేశారు. చంపై సోరెన్ శుక్రవారం (30న) బిజెపిలో చేరతారు. ఆయన జెఎంఎం నుంచి రాజీనామా చేసేంత వరకు ఝార?ండ్ జల వనరుల శాఖ మంత్రిగా కొనసాగుతారు. చంపై సోరెన్ కదలికలపై ఒక కన్ను వేసి ఉంచవలసిందిగా తమను రాష్ట్ర ప్రత్యేక



బ్రాంచ్ చీఫ్ కోరారని ఝార?ండ్ పోలీసులు వెల్లడించినట్లు శర్మ తెలియజేశారు. ‘వారి గూఢచర్యం ఐదు నెలలుగా సాగుతోంది. దానిపై ఎంతో డబ్బు ఖర్చు చేశారు. ఇప్పుడు చంపై సోరెన్ ఢిల్లీలో ఎఫ్ఐఆర్ దాఖలు చేశారు. దర్యాప్తు సాగుతోంది. మా వద్ద ఆ పోలీసుల వివరాలు, ఫోటోలు ఉన్నాయి’ అని శర్మ చెప్పారు. ఈ అంశంపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని శర్మ కోరారు. ఈ వ్యవహారంపై దర్యాప్తు కోరుతూ ఝార?ండ్ బిజెపి కూడా రాష్ట్ర గవర్నర్‌ను కలుసుకోవచ్చునని భావిస్తున్నారు.

# “న్యాయం ఎక్కడ ఉంది”

## డాక్టర్ రేప్–మర్డర్‌లో సీబీఐకి మమతా బెనర్జీ ప్రశ్న



కోల్‌కతా: కోల్‌కతా ఆసుపత్రిలో వైద్యురాలిపై అత్యాచారం–హత్య ఘటనపై బిజెపి దాడికి ప్రతిగా పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఈ రోజు సున్నితమైన కేసులో సిబిఐ దర్యాప్తులో పురోగతిని ప్రశ్నించారు మరియు “న్యాయం ఎక్కడ ఉంది” అని ప్రశ్నించారు. తృణమూల్ కాంగ్రెస్ విద్యార్థి విభాగం వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని జరిగిన బహిరంగ కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఆర్‌జి కర్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ సెమినార్ హాల్‌లో విధి నిర్వహణలో చనిపోయిన రెండు రోజుల తర్వాత బాధితురాలి తల్లిదండ్రులను కలిశానని చెప్పారు. “నేను ఐదు రోజుల సమయం అడిగాను, కానీ కేసును సిబిఐకి పంపాను, వారికి న్యాయం వద్దు. ఆలస్యం కావాలి. 16 రోజులు అయ్యింది, న్యాయం ఎక్కడ ఉంది?” అని అడిగింది. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాలకు పిలుపునిస్తుందని, రేపిస్టులకు ఉరిశిక్ష విధించాలని డిమాండ్ చేస్తూ బిల్లును ప్రవేశపెడతామని ముఖ్యమంత్రి చెప్పారు. కోల్‌కతా వీధుల్లో గందరగోళ దృశ్యాలకు దారితీసిన రాష్ట్ర సెక్రటేరియట్ నబన్నకు మార్చ్‌పై తృణమూల్ నాయకుడు బిజెపిని చీల్చిచెండాడారు. ఈ మార్చ్‌ను విద్యార్థి సంఘాలు ప్లాన్ చేశాయని నిర్వాహకులు చెప్పగా, అశాంతి సృష్టించడానికి ఇది బిజెపి–ఎబివిపి కుట్ర అని తృణమూల్ ఆరోపించింది. ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయువు షెల్స్, వాటర్ క్యానన్లు మరియు లాఠీలను ప్రయోగించడంతో 200 మందికి పైగా అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల చర్యకు నిరసనగా బీజేపీ ఇవాళ 12 గంటల బంద్‌కు పిలుపునిచ్చింది. మృతదేహాలు కావాలంటూ బీజేపీ బంద్‌కు పిలుపునిచ్చింది.. నిందితులకు ఉరివేసుకుని న్యాయం జరగాలని కోరుతున్నాం.. బాధితురాలికి న్యాయం చేయాలనే లక్ష్యం నుంచి వాళ్లు (బీజేపీ) దూరమయ్యారు.. ఇప్పుడు బెంగాల్ పరువు తీస్తున్నారు.. బీజేపీకి సిగ్గులేదు. వాళ్లు కుట్రలో మునిగితేలుతున్నారు” అని ఆమె అన్నారు. నగర పోలీసులపై ముఖ్యమంత్రి ప్రశంసల వర్షం కురిపించారు. దాడికి గురైనప్పటికీ, వారు ఉచ్చులో పడకుండా, మరణాలను నిరోధించిన పోలీసులకు నేను సెల్యూట్ చేయాలనుకుంటున్నాను. అంతకుముందు జరిగిన కార్యక్రమంలో తృణమూల్ ప్రధాన కార్యదర్శి మరియు శ్రీమతి బెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీ మాట్లాడుతూ, కేంద్రం ఈ విషయంలో చర్యలు తీసుకోకపోతే అత్యాచార నిరోధక చట్టం కోసం పార్టీ ప్రైవేట్ మెంబర్స్ బిల్లును ప్రవేశపెడుతుందని అన్నారు.

తెలంగాణ క్యాపిటల్

# సంపాదకీయం

గురువారం, ఆగస్టు 29, 2024

## నిషేధానికి గురైన తొలి తెలుగు చిత్రం

తెలుగు సినిమా చరిత్రలో ప్రభుత్వం ఆంక్షలకు, నిషేధానికి గురైన మొట్ట మొదటి చిత్రం 'రైతుబిడ్డ'. ఆ రోజుల్లో జమీందారీ వ్యవస్థకూ, విధానాలకూ వ్యతి రేకంగా ఈ చిత్రం చేయడం ఒక రకంగా పెద్ద సాహసమే. ఈ చిత్రంలో జమీందార్ల దౌర్జన్యాలను కళ్ళకు కట్టినట్టుగా చూపించారు గూడవల్లి రామబ్రహ్మం. ఆనాటి జమీందారీ గ్రామాలలో సన్న కారు రైతులు అనుభవిస్తున్న కడ గండ్లను, జమీందారుల అకృత్యాలను, ఈ సినిమాలో కళ్లకు కట్టినట్టుగా చిత్రీకరించాలని, ఈ విషయంలో ఎలాంటి అవాంతరాలు ఎదురైనా తట్టుకుని నిలబడాలని రామబ్రహ్మం ధృఢ నిశ్చయం చేసు కున్నారు. ఈ వాస్తవాన్ని జీర్ణించు కోలేని జమీందారులు ఆగ్రహించి, ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి చివరికి ఆయా జమీందార్ల ప్రోద్భలంతో నిషేధింప చేశారు. బొబ్బిలి రాజా, వెంకటగిరి రాజా సినిమా నిర్మాత మీద పరువు నష్టం దావా వేస్తామని బెదిరించారు. తెలుగు చలన చిత్రాల్లోని కథా గమనానికి కొత్త స్ఫూర్తినిచ్చిన ఈ చిత్రంను లక్ష రూపాయలకు పైగా వ్యయంతో మద్రాసులోని ఎం.పి.పి.సి. స్టూడియో ప్రాంతంలో నిర్మించి 27-8-1939న విడుదల చేశారు. 'గూడవల్లి రామబ్రహ్మం... 'దున్నే వాడిదే భూమి', 'జమీందారీ విధానాలు పోవాలి' లాంటి అంశాలను ప్రాతిపదికగా చేసుకుని 'రైతుబిడ్డ' కథ సిద్ధం చేశారు. తాపీ ధర్మారావు నాయుడు, త్రిపురనేని గోపీచంద్ తో కలిసి 'రైతుబిడ్డ'కు మాటలు రాశారు. కొన్ని పాటలను తాపీ ధర్మారావు, సముద్రాల రాఘవాచార్య రాశారు. మల్లాది విశ్వనాధ కవిరాజు హాస్య సంభాషణలు సమ కుర్చారు. అప్పటికే రైతు ఉద్యమం మీద పాటలు రాసిన కొసరాజు రాఘవయ్య చౌదరిని రైతు ప్రతినిధి రామిరెడ్డి పాత్రకు ఎంపిక చేశారు. ప్రముఖ రైతు ఉద్యమ నాయకులు, నెల్లూరు. ''జమీన్ రైతు' వార పత్రిక స్థాపకులు నెల్లూరు వెంకట్రామా నాయుడు గేయాలను, తుమ్మల సీతా రామమూర్తి పద్యాలను కూడా ఈ చిత్రంలో రామబ్రహ్మం వినియోగించు కున్నారు. కథానాయకుడైన రైతు పెద్ద నర్సిరెడ్డి పాత్రకు బళ్ళారి రాఘవను ఎంపిక చేసుకున్నారు. ఆయన భార్య పాత్రకు ప్రముఖ రంగస్థల నటి కొమ్మూరి పద్మావతి దేవి ఎంపికయ్యారు. ఆంధ్రకేసరి' టంగుటూరి ప్రకాశం పంతులు సోదరుని కుమార్తె 14 ఏళ్ల టంగుటూరి సూర్య కుమారిని రైతు కుమార్తె పాత్రకు తీసుకున్నారు. 1939 ఆగస్టు 27న 'రైతుబిడ్డ' ఆంధ్ర దేశంలో 11 కేంద్రాల్లో విడుదలైంది. అంతకు ముందే ఆ చిత్ర ప్రదర్శనను ఆపు చేయిం చాలని కొంత మంది జమీందార్లు న్యాయస్థానం ద్వారా 'స్టే ఆర్డర్' జారీ చేయించారు. కానీ, అప్పటికే సెన్సార్ బోర్డు వారు ఆ సినిమా ప్రదర్శనకు అనుమతి ఇవ్వడంతో సినిమా విడుదలకు ఎలాంటి ఇబ్బందీ కలగలేదు. వెంకటగిరి జమీందార్లు. ''రైతుబిడ్డ' చిత్రం ప్రింట్లు కొన్నింటిని తగలబెట్టించి ప్రదర్శనలను ఆపు చేయించడానికి ప్రయత్నించడంతో అల్లర్లు చోటు చేసుకున్నాయి. జమీందారీ వ్యవస్థలను రద్దు చేయాలని ప్రభుత్వం బిల్లు పెట్టిన కొన్నేళ్లకు ముందే రామబ్రహ్మం 'రైతు బిడ్డ'ను తీసి దర్శకుడిగా తానెంత ముందు చూపు గల వాడినో నిరూపించు కున్నారు. అందుకే మదరాసు అసెంబ్లీలో టంగుటూరి ప్రకాశంగా బిల్లు ప్రవేశ పెట్టడానికి 'రైతు బిడ్డ' సినిమా ఎంత గానో తోడ్పడిందని అప్పట్లో చెప్పుకునేవారు. 'మాలపిల్ల' సినిమాతో తెలుగు సినిమా సంగీతాన్ని ఒక మలుపు తిప్పిన భీమవరపు నరసింహారావు 'రైతుబిడ్డ'తో మరోసారి తన సత్తా చాటుకున్నారు. అలాగే జమీందారు అనుచరుడిగా రైతులను పీడించే ఖాసా సుబ్బన్న పాత్రలో ఆయన నటించారు. కొసరాజు పాటలు రాసి, నటుడుగా కూడా ఆయనకు తన పాత్రకు సంబంధించిన పాటలను తానే పాడుకున్నారు. బళ్లారి రాఘవ కీర్తిని మరింత పెంచింది ఈ సినిమా. ప్రసిద్ధ నృత్య దర్శకుడు వేదాంతం రాఘవయ్య ఈ చిత్రానికి నృత్య సారథ్యం వహించడమే కాక, దశావతార నృత్య సన్నివేశంలో నటించారు కూడా. గూడవల్లి రామబ్రహ్మం కూడా ఈ చిత్రంలో పత్రికా సంపాదకునిగా నటించారు. ప్రముఖ ఆర్ట్ డైరెక్టర్ మాగోఖలే ఈ సినిమా ద్వారానే ప్రవేశిం చారు. మద్రాసు ప్రావిన్స్ ప్రధాన మంత్రిగా వున్న (1930-32) బొల్లిని ముని స్వామి నాయుడికి ఈ చిత్రాన్ని అంకిత మిచ్చారు. ఆయన రైతు పరిరక్షణకు తనవంతు సహాయ సహకారాలు అంద జేశారు. ఆనాటి జమీందారీ గ్రామాలలో సన్న కారు రైతులు అనుభవిస్తున్న కడ గండ్లను, జమీందారుల అకృత్యాలను, ఈ సినిమాలో కళ్లకు కట్టినట్టుగా చిత్రీకరించాలని, ఈ విషయంలో ఎలాంటి అవాంతరాలు ఎదురైనా తట్టుకుని నిలబడాలని రామబ్రహ్మం ధృఢ నిశ్చయం చేసు కున్నారు. ఈ వాస్తవాన్ని జీర్ణించు కోలేని జమీందారులు ఆగ్రహించి, ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి చివరికి ఆయా జమీందార్ల ప్రోద్భలంతో నిషేధింప చేశారు. బొబ్బిలి రాజా, వెంకటగిరి రాజా సినిమా నిర్మాత మీద పరువు నష్టం దావా వేస్తామని బెదిరించారు.

## ఎలాంటి తప్పులు లేకుండా సక్రమంగా ఎల్ఆర్ఎస్ ప్రక్రియనునిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు





మహబూబ్ నగర్ ఆగష్టు, 28:

బుధవారం ఆమె మహబూబ్ నగర్ జిల్లా ,భూత్పూర్ మున్సిపల్ పరిధిలో నిర్వహిస్తున్న ఎల్ఆర్ఎస్ ప్రక్రియను పరిశీలించారు మున్సిపల్ పరిధిలో ఎల్ఆర్ఎస్ ప్రక్రియ నిర్వహించేందుకు ఏర్పాటుచేసిన రెవెన్యూ, మున్సిపల్, నీటిపారుదల శాఖ బృందంతో ఆమె కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ వెనుక వైపు ఉన్న స్థలంలో నిర్వహిస్తున్న ఎల్ఆర్ఎస్ ప్రక్రియను తనిఖీ చేశారు. ఎల్ఆర్ఎస్ బృందంతో ఆమె మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ ఎలా చేస్తున్నారని? వారు చేస్తున్న ప్రక్రియను తనిఖీ చేశారు. అంతేకాక ఎల్ ఆర్ ఎస్ కై వచ్చిన దరఖాస్తులపై మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్లతో ఆరా తీశారు. రెవెన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ లో భాగంగా సర్వే నంబర్ , భూమి విస్తీర్ణం,ఇప్పటివరకు ఎంత చేశారు? చేసిన వివరాలు కరెక్టా కాదా అన్న వివరాలను తనిఖీ చేశారు. అలాగే నీటిపారుదల శాఖ అధికారులతో ఆమె మాట్లాడుతూ మొత్తం ప్రక్రియ ప్రభుత్వం రూపొందించిన నియమ నిబంధనలు ప్రకారమే జరగాలని చెప్పారు. బూర్పూర్ మున్సిపాలిటీలో ఎల్ఆర్ఎస్ ప్రక్రియ సవ్యంగా నిర్వహిస్తుండడం పట్ల ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయను సందర్శించారు. పాఠశాలలోని కిచెన్, స్టోర్ రూమ్ ను, అలాగే విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత ,హాస్టల్ ,టాయిలెట్స్, ఆట స్థలాన్ని అన్నిటిని తనిఖీ చేశారు. అంతేకాక విద్యార్థినులతో ముఖాముఖి మాట్లాడి భోజనం ఎలా ఉందని? కేజీబీవీ లో సౌకర్యాలు ఎలా ఉన్నాయి ? అని అడిగి తెలుసుకున్నారు.మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా? ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా ? అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు పాఠశాల ఆవరణలో రీసైకిలింగ్ ఆర్ ఓ ఆర్ వాటర్ ప్లాంట్ తనిఖీ చేసి లీకేజీ అవుతుండగా దాన్ని మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు. . పాఠశాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనం పెట్టాలని ,అంతేకాక విద్యార్థుల ఆరోగ్యం పట్ల, విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రిన్సిపాల్ కు,ఉపాధ్యాయులకు సూచించారు. భూత్పూర్ మున్సిపల్ కమిషనర్ సురేందర్ రెడ్డి, బూత్పూర్ తాసిల్దార్ యూపీ రాజు, కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపల్ ప్రశాంతి, ఇరిగేషన్ అధికారులు, తదితరులు ఉన్నారు జారీ చేసిన వారు సహాయ సంచాలకులు, సమాచార శాఖ, మహబూబ్ నగర్లి

## సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మల్లం వెంకటేశం ఏకగ్రీవంగా ఎన్నిక



ఆగష్టు, 28: సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్,జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు,రాష్ట్ర అధ్యక్షులు ఎలిగేండ్ల వెంకటేష్ ఆదేశాల మేరకు బుదవారం జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సురా స్రవంతి మల్లం వెంకటేశం కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మల్లం వెంకటేశం మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించిన జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ కు మరియు జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు కు,రాష్ట్ర అధ్యక్షులు ఎలిగేండ్ల వెంకటేష్ కు, జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్ కు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సురా స్రవంతి కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మల్లం వెంకటేశం మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారుల నుంచి సహకారం లభించడం లేదన్నారు. అధికారుల్లో జవాబుదారితనం కొరవడిందన్నారు. సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో ఆ వ్యక్తికి కోరిన సమాచారం అందించాల్సిన బాధ్యత ఆయా అధికారులపై ఉందన్నారు. నిర్ణీత సమయంలోపు అందించకపోతే అప్పిలేట్ అధికారికి అప్పీల్ చేసుకోవచ్చన్నారు. ఇక్కడా స్పందన రాకపోతే రాష్ట్ర సమాచార చట్టం చీఫ్ కమిషనర్ కు అప్పీల్ చేసుకోవాలన్నారు. కమిషన్ స్పందించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటుందన్నారు.సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజ్యాంగం కల్పించిన ఈ హక్కును నిరాకరించే అధికారం ప్రభుత్వ వ్యవస్థలో ఏ శాఖ, అధికారికి లేదన్నారు. సంస్థ నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి బయటకు తీస్తూ సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సురా స్రవంతి,మాదగోని శ్రీనివాస్ గౌడ్, పందుల రాజు గౌడ్, బత్తుల మహేష్ గౌడ్ పాల్గొన్నారు..

## విద్యార్థులకు మహిళ చట్టాలపై అవగాహన






మద్దూర్ ఆగష్టు, 28:

లిమద్దూర్ లోని కె జి బి పాఠశాల విద్యార్థులకు బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా హరాస్మెంట్, పోక్సో యాక్ట్, సైబర్ క్రైమ్స్, గృహ హింస, షీ టీమ్స్, భరోసా సెంటర్, బాల్య వివాహలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ తదితర అంశాలపై విద్యార్థుల కు అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్బంగా షి టీమ్ పోలీసులు బలరాజు, సమీనా, చెన్నయ్య మాట్లాడుతూ... ముఖ్యంగా మహిళలపై చిన్నపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలనే ఉద్దేశంతోనే ఈ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. యుక్తవయసులో ఉన్న పిల్లల దైనందిన కార్యకలాపాలను తల్లిదండ్రులు ఎల్లప్పుడూ గమనిస్తూ ఉండాలని, బాల్యవివాహలను ప్రోత్సహించరాదని అలాంటివారు ఎవరైనా ఉంటే షి టీమ్, సంబంధిత పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొనబడతాయని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా అందరు అప్రమత్తంగా ఉండాలని మరియు వాటిపై అవగాహన ఉండాలని అలాగే సైబర్ నేరానికి గురైతే 1930 కి సమాచారం ఇవ్వాలని సూచించారు. నారాయణపేట జిల్లా పరిధిలో మహిళల, విద్యార్థుల రక్షణ మరియు భద్రత కొరకు షీ టీమ్స్ పనిచేస్తున్నాయని ఏలాంటి ఆపద సమయం లోనైనా షీ టీమ్ నంబర్ 8712670398 కి పిర్యాదు చేయవచ్చు అని తెలిపారు. మంచిగా చదువుకొని భవిష్యత్తును తీర్చిదిద్దుకునేలా జాగ్రత్తలు పాటించాలని కోరారు. హాస్టల్లో ఉన్నప్పుడు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎవరిని నమ్మరాదని సూచించారు. ఆపదలో ఉన్నవారు టోల్ ఫ్రీ నంబర్స్ 1930,108,100,112 లకు ఫోన్ చేసి పోలీసు మరియు ఇతర శాఖల యంత్రాంగం యొక్క సేవలు పొందాలని కోరారు. ప్రతి ఒక్కరూ కూడా మహిళలపై, చిన్న పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను నిరోధించేందుకు బాధ్యతగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షి టీమ్ పోలీసులు బల రాజ్, సమీనా, చెన్నయ్య, విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు.

## ఆటలతో ఆరోగ్యం - ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు



మద్దూర్ ఆగష్టు, 28:

ఆటలతో ఆరోగ్యం పెంపొందించబడుతుందని ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు అన్నారు. ఆగష్టు 29 క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధారం నాడు కొత్తపల్లి మండల పరిధలోని నిడ్జింత ఉన్నత పాఠశాల ఆవరణలో స్నేహ పూర్వక పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినాన్ని పురస్కరించుకుని యావత్తు దేశం అత్యంత శ్రద్ధాసక్తులతో వివిధ క్రీడా పోటీలను నిర్వహించుకోవడం గర్వించదగిన విషయమన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలన్నారు. జీవితంలో ప్రతీ ఒక్కరికీ ఆటలతోనే ఆరోగ్యం సాధ్యమన్నారు. ఖో ఖో ఆటలో ప్రతిభ చూపిన క్యాతన్ పల్లి , నిడ్జింత క్రీడాకారులను ప్రశంసలతో ముంచెత్తారు.జిల్లా స్థాయిలో కూడా రాణించి పాఠశాల కు మంచి పేరు తీసుకొనిరావాలన్నారు.అనంతరం బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లాజర్,విజయ్ రెడ్డి, వేణు గోపాల్, రంగ శ్రీనివాస్, నగేష్, భీమ్సెన్, దేవేంద్రప్ప, ఆనందం, సుజాత, పీడీ కతలప్ప, షఫీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన -మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



వనపర్తి ఆగస్టు 28:

వనపర్తి చందాపూర్ గ్రామానికి చెందిన మాజీ,ఎమ్ పి టి సి,పుల్లరి లక్ష్మి సత్య నారాయణ కుమారుడు కృష్ణ మోహన్ వివాహం అపర్ణ తో సంగం ఫంక్షన్ హాల్ నందు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.నిరంజన్ రెడ్డి వెంట నందిమల్ల అశోక్,చంధాపూర్ కురుమూర్తి ఉన్నారు.

## మృతని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన మాజీ ఎంపీపీ



చిన్న చింతకుంట 28:

కౌకుంట్ల మండల పరిధిలోని ముచ్చంతల గ్రామ టిఆర్ఎస్ నాయకురాలు నర్సింగమ్మ తండ్రిగారైన బోయ కొండన్న మరణించాడు అన్న విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ హర్షవర్ధన్ రెడ్డి కొండన్న భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అలాగే ముడతని కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం కూడా అందించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

## ఆర్మీ జవాన్ పై దాడి



మద్దూర్ ఆగష్టు 28 :

మండల పరిధిలోని చింతల్ దిన్ని గ్రామంలో ఆదివారం నాడు ఉదయం ఏడు గంటలకు ఆర్మీ జవాన్ మండే శ్రీనివాస్ తండ్రి మండి భీమప్ప ఇంటిపైన 30 ఏళ్ల కింద అమ్మిన ఇంటి జాగా లో ఇల్లు కట్టుకోవడం జరిగింది. రాళ్ల గోడ తో కాంపౌండ్ వాల్ నిర్మించుకోవడం జరిగిందని, అ ట్టిస్థలం మాది అని రెడ్డిలు దౌర్జన్యంగా జవాన్ పైన విపరీతంగా కొట్టడం జరిగిందని, ఇప్పుడు ఆర్మీ జవాన్ హైదరాబాద్ మిలిటరీ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడు. ఇట్టి విషయాన్ని యాదవ సంఘం ఉమ్మడి జిల్లా నాయకులు ఈరోజు చింతల దీన్నే గ్రామాన్ని సందర్శించి తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షుడు నరసింహ యాదవ్, జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం అధ్యక్షుడు శాంతన్న యాదవ్, డైరెక్టర్లు సాయిలు యాదవ్, రాజగోపాల్ యాదవ్, మద్దూరు మండల యాదవ సంఘం అధ్యక్షుడు మల్లేష్, కుర్మప్ప తదితర నాయకులు పాల్గొన్నారు

## వడ్డేమాన్ లో విజయవంతమైన ఆరోగ్య శిబిరం




బిజినపల్లి, ఆగష్టు, 28:

ఆగస్టుమండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో బుధవారం నాడు రుద్ర హెల్త్ కేర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం విజయవంతమైనట్లు కార్యదర్శి లింగారెడ్డి తెలిపారు.రుద్ర హెల్త్ కేర్ వైద్యులు డాక్టర్ ప్రియాంక, సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామస్తులకు వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా సూచనలు సలహాలు మందులు అందజేశారు.ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. వ్యక్తిగత పరిసరాల శుభ్రత పాటించాలని ఉన్నారు.ఈ ప్రత్యేక శిబిరంలో 360 మంది పైగా గ్రామస్తులు పాల్గొని ఉచిత చికిత్సలు పొందారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సిబ్బంది కెంచే రాజేష్, చిన్న కృష్ణారెడ్డి,హనుమంత్ రెడ్డి గ్రామ ఆశా కార్యకర్తలు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 2 డిఫరెంట్ లుక్స్‌తో 'దేవర'..

# కొరటాల గట్టిగానే కొట్టేట్టున్నాడుగా!




యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా దర్శకుడు కొరటాల శివ తెరకెక్కిస్తున్న భారీ పాన్ ఇండియా యాక్షన్ చిత్రం దేవర. తారక్, కొరటాల కాంబినేషన్‌లో రాబోతున్న ఈ రెండో సినిమాపై భారీ అంచనాలున్నాయి. మేకర్స్ మంగళవారం ఈ సినిమా నుంచి ఒక పవర్‌ఫుల్ పోస్టర్‌ని రిలీజ్ చేశారు. తమ భయం తాలూకా ముఖాలు వీరే అంటూ ఎన్టీఆర్ తాలూకా రెండు డిఫరెంట్ లుక్స్‌ని కలిపి ఉన్న పోస్టర్‌ని రిలీజ్ చేశారు. ఇందులో ఒక ముఖం నవ్వుతూ మరో ముఖం కోపంగా కనిపిస్తున్నాయి. 'దేవర' చిత్రాన్ని రెండు భాగాలుగా రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేశారు.

తొలి భాగాన్ని సెప్టెంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ చేసేందుకు చిత్ర యూనిట్ రెడీ అయింది. ఇక ఈ సినిమాలో ఎన్టీఆర్ రెండు పాత్రల్లో నటిస్తుండటంతో అభిమానులు 'దేవర'ను ఎప్పుడెప్పుడు చూద్దామా అని ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఈ భారీ చిత్రానికి అనిరుద్ సంగీతం అందిస్తుండగా ఎన్టీఆర్ ఆర్ట్, యువసుధ ఆర్ట్ వారు నిర్మాణం వహిస్తున్నారు.

# నా కల నెరవేరింది



వరల్డ్ పికిల్‌బాల్ లీగ్ చెన్నై ఫ్రాంఛైజీని కొనుగోలు చేసినట్లు అగ్ర కథానాయిక సమంత ఇటీవలే ప్రకటించిన విషయం తెలిసిందే. తన జీవితంలో ఇదొక కొత్త ఆరంభమని ఆనందం వ్యక్తం చేసింది. తాజాగా ఈ భామ ఇన్‌స్టాగ్రామ్‌లో పికిల్‌బాల్ గేమ్ ఆడుతున్న వీడియో ఒకటి షేర్ చేసింది. ఇందులో సమంత ఎంతో ఎనర్జిటిక్‌గా కనిపించింది. ఈ వీడియోను చూసిన వారు గేమ్ పట్ల సమంత పట్టుదల చూసి ఆశ్చర్యపోతున్నారు. చిన్నతనం నుంచి తనకు ఆటలంటే చాలా ఇష్టమని, ఫ్రాంఛైజీని కొనుగోలు చేయడంతో తన కల నెరవేరిందని సమంత పేర్కొంది. 'పాఠశాల రోజుల్లో స్పోర్ట్స్‌పై ఎంతో మక్కువ ఉండేది. అయితే నా పేరెంట్స్ మాత్రం ఆటలపై దృష్టి పెడితే చదువును నిర్లక్ష్యం చేస్తానేమోనని భయపడేవారు. అలా ఆటలకు దూరమయ్యాను. ఆ తర్వాత స్పోర్ట్స్ విలువేమిటో తెలిసొచ్చింది. అవి మనల్ని ఆరోగ్యంగా వుంచడమే కాకుండా ఆత్మవిశ్వాసంతో జీవితాన్ని సాగించేలా ధైర్యాన్నిస్తాయి' అని సమంత చెప్పింది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్‌మీడియాలో అందరిని ఆకట్టుకుంటున్నది. ఇక సినిమాల విషయానికొస్తే స్వీయ నిర్మాణంలో సమంత 'మా ఇంటి బంగారం' అనే చిత్రాన్ని రూపొందిస్తున్నది.

# నెక్స్ట్ టైం మీరు దిశా పటాని లాగా ప్లంజింగ్ నెక్‌లైన్‌ని ధరిస్తే...





చిక్ బాడీకాన్ నంబర్‌లను అలంకరించడంలో దిశా పటానీకి ఉన్న ప్రవృత్తి తెలిసిందే. నటి తన రిస్క్ ఫిట్‌లతో మమ్మల్ని ఎప్పుడూ నిరాశపరచలేదు. ఆమె రెడ్ కార్పెట్ మీద నడుస్తున్నా లేదా సినిమాని ప్రమోట్ చేస్తున్నా, ఆమె ఎంచుకున్న ప్రతి %ూుాణ%లో ఆమె సంతకం శైలి ప్రతిబింబిస్తుంది. ఆమె ప్రతి రూపాన్ని చాలా దోషరహితంగా ఎలా తీస్తుందో మీరు ఎప్పుడైనా ఆలోచిస్తే, రహస్యం సరైన లోదుస్తులలో ఉంది. ఇటీవల, నటి మరొక రూపాన్ని అందించింది, అక్కడ ఆమె మళ్లీ అద్భుతమైన బ్యాక్‌లెస్, నెక్‌లైన్ దుస్తులలో ఓంఫ్ ఫ్యాక్టర్‌ను పెంచింది. టై-డై నంబర్ ఉష్ణోగ్రతను పెంచడానికి ఖచ్చితంగా ఉంది. ఇది బోల్డ్ ప్లంగింగ్ నెక్‌లైన్ మరియు మిక్స్-మ్యాచ్ ప్యాటర్న్‌లతో వచ్చింది. మీరు కూడా మీ డ్రెస్సింగ్ గేమ్‌ను సులభంగా మరో స్థాయికి తీసుకెళ్లాలని ఆశిస్తున్నట్లయితే, మీరు ఎంచుకున్న దుస్తులకు అనుగుణంగా సరైన లోదుస్తులను ఎంచుకోవాలి. దిశా ధరించే ప్లంజింగ్





నెక్‌లైన్ నంబర్‌కు ఆమె దుస్తులకు అతుకులు లేని ముగింపుని అందించడానికి చనుమొన స్టిక్-ఆన్‌లు లేదా రొమ్ముపై పాస్టీలు అవసరం. ఇది దుస్తులు ధరించినప్పుడు స్పృహలో ఉండకుండా భుజాలకు లేదా వెనుకకు ఉరుగుజ్జులు లేదా పట్టీలు కనిపించకుండా చేస్తుంది. దిశా పటానీ యొక్క అద్భుతమైన ఫ్యాషన్ ఎంపికలు తరచుగా మమ్మల్ని ఆశ్చర్యపరిచాయి. ఇంతకుముందు, నటి అద్భుతమైన సెమీ-షీర్ కార్సెట్ ఆఫ్-షోల్డర్ నంబర్‌లోకి జారిపోయింది, అది ఆమెను సరైన ప్రదేశాలలో కౌగిలించుకుంది. వార్డ్‌రోబ్ లోపాల గురించి చింతించకుండా ఇలాంటి దుస్తులను ఎలా తీసివేయాలి అని మీరు ఆలోచిస్తున్నట్లయితే, మేము మీకు కవర్ చేసాము. అటువంటి దుస్తులకు భుజాలు కనిపించే పట్టీలు లేకుండా ఉండేలా బాగా అమర్చిన స్ట్రాప్‌లెస్ బ్రాలను ఎంచుకోవాలి. స్టిక్-ఆన్ బ్రాను ఎంచుకోవడం కూడా అలాంటి దుస్తులకు ఒక ఎంపిక, అయినప్పటికీ ఇది రొమ్ములకు తక్కువ పట్టును అందిస్తుంది. గతంలో, దిశా డేట్ నైట్ గోల్స్‌ను అద్భుతమైన బ్లాక్ కార్సెట్ షీర్ డ్రెస్‌లో అందించింది. మీరు దిశా వంటి వేషధారణను ధరించాలనుకుంటే, మీ డేట్ నైట్ %ూుాణ%ని చాలా అద్భుతంగా కనిపించేలా చేయడానికి బ్రాలను అతుక్కోండి. అలాంటి డ్రెస్‌లకు అతుకులు లేని ఫిట్ అవసరం మరియు స్టిక్-ఆన్ బ్రాలు డెలివరీ చేయడానికి సరైనవి. దిశా పటానీ లాగా మీరు సరైన వాటిని మరియు రాక్ సెలబ్రిటీ-వంటి దుస్తులను ఎంచుకోగలిగినప్పుడు అసౌకర్యమైన లోదుస్తులతో వ్యవహరించే అవాంతరాన్ని ఎవరు కలిగి ఉండాలనుకుంటున్నారు.